# పినాకిని తీరం

## గెలుస్తాం, గెలిపిస్తాం !

వారు, మేము మనందరం గెలవడు గెలవడు, డిపాజిట్ రాదు డిపాజిట్ రాదు అంటూ అపశకునపు కూతలు కూస్తాం. శుభం అనాల్సిన సమయంలో ఇటువంటి అపభ్రంశపు ప్రలాపాలు ధీరులు, పిరికి పందలు, ఆత్మవిశ్వాసము ఆత్మస్థైర్యము లేని అసమర్థులు, రాజకీయ మాయ మర్మాలు తెలియని అమాయకులు అర్భకులు చేయవలసినవి; మనసులో గుబుళ్లున్నా, సందేహాలు సంశయాలు అనుమానాలు అభ్యంతరాలు వున్నా, పై కన్నా మేక పోతు గాంభీర్యంతో అరి భయంకరంగానైనా కనపడ వలసింది. అటువంటిది పోయి నీరసంగా నిర్వీర్యంగా నీరు గారి పోయినట్లు వాగడం ఏమి లాభం! ఈ విధమైన పాఠాలు, సూక్తాలు బోధించాలన్నా, శిక్షణ గరపాలన్నా చెప్పినవి అర్థం చేసుకోవాలన్నా అక్షర యజ్ఞం కంటే కష్టతరం.

కూటికి గుడ్డకు రాని ఈ శుష్కప్రియాలెందుకు గాని, తాననుకున్న వ్యక్తిని నాయకుడు ఢంకా బజాయించి గెలిపించి తీరుతారు. నమ్మండి నమ్మకపోండి– ఇది నిజం, ముమ్మాటికీ వాస్తవం!

అభ్యర్థి ఎవరు; అతని అర్హతానర్హతలు, యోగ్యతా యోగ్యతలు, గుణశీలాలు, స్థితి సంపదలు, బలాబలాలు, అనుకూల ప్రతికూలతలు, సేవా విలువల పరిశీలనలు, మదింపులు, వ్యక్తిత్వాలు చింతకాయల వంటి చొప్పదంటు ప్రశ్నలు అనవసరం. లాయల్టీగా పిలువబడే, లేక పరిగణింప బడే స్వామిభక్తి విధేయ వర్తనాభినయ శిక్షా మణులకు ప్రథమ తాంబూలం, ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. రెండవ అభిప్రాయం లేదు, రెండవ ఆలోచనకు చోటు లేదు. రెండవ వారికి స్థానం లేదు. అనుకుంటే అది జరిగి తీరవలసిందే – నూరు ఆరు గాని, ఆరు నూరు గాని, ఆకాశం తల్లక్రిందులు కాని!

ఆ నాయకత్వంలోని విలక్షణం, దాని పురోగమనం పురోభివృద్ధిలోని రహస్యం ఇదే! ఆ నాయకత్వానికి విజయమే ఏకైక లక్ష్యం – ప్రతిష్టలు అప్రతిష్టలు రాజకీయాలలో క్షణికం; సర్వసాధారణం; వాటిని మాపుకోవడం సులభం! అందువల్ల దాన్ని గూర్చిన దుగ్ధ కూడా అనవసరం, అప్రస్తుతం, అవివేకం. కందకు లేని దురద కత్తి పీటకెందుకు చెప్పండి? అసలోళ్లకు లేని భయాందోళనలు ఇతరుల కెందుకు చెప్పండి? చూచైనా ధైర్యం తెచ్చుకోండి. నిశ్చింతగా జరిగేది చూస్తూ వుండిపోండి!

గెలుస్తాం, గెలిపిస్తాం అంటే – లేపిరా, లేవని కాదు; ఆ నాయకుడని నా భావం. ఎట్లా అంటారా? అతి తక్కువ సమయంలో అనితర సాధ్యంగా, అతిలోక హర్షణీయంగా, అత్యద్భుతంగా, నయన పర్వ సుందరంగా తిరుపతి కాంగ్రెస్ మహాసభలు ఎట్లా నెరవేర్చ గలిగారో ఇదీ అట్లనే! అప్పుడు అంత గొప్పగా జరప గలిగినందుకు ప్రతిఫలం సాంప్రదాయకంగా కార్యవర్గ సభ్యత్వంతో గౌరవం లభించ వలసింది పోయి, అనతికాలంలో వున్న ముఖ్యమంత్రిత్వమూ లేకుండా చేయబడడం! అప్పుడు ఇక్కడ పోయిందిమాత్రం వుండదు; ఆయన కాయనే సాటి అనిపించుకుంటారు; ఎత్తుగడలలో, వ్యూహ రచనలో, కార్యసాధనా కౌశలంలో ప్రజ్ఞావంతుడని పించుకుంటారు! చీపురు పుల్లను పెట్టి గెలిపించుకోగల అసాధ్యుడని పించుకుంటారు. తానొకటి తలిస్తే దైవం మరొకటి తలిస్తే? – అటువంటి సంశయాత్ములం ఎందుకు కావాలి?

తిరుపతిలో వలె కోవూరులో జనధన వస్తు వాహన సమీకరణ జరగబోతుంది. ఎలక్షన్ నిధి స్వాహా చేసే వారి పరం కాబోదు ఎన్నిక. ఎన్నికలో గెలుపు తనదిగా భావించి చిత్తశుద్ధితో ప్రచార పోరంగు కార్యకలాపాలను అతిసమర్థతో నిర్వహించగల వ్యక్తి ఆధ్వర్యం లభిస్తుంది. వారి మంది మార్బలం గ్రామగ్రామాన్ని, ఇంటింటిని, ప్రతి ఓటరును ముట్టడిస్తారు. వీధి వీధిని మూడు రంగుల జండాలు, బ్యానర్లతో నింపివేస్తారు. ప్రధానమైన స్థలాల్లో పెద్ద పెద్ద కటవుట్లు నిలుపుతారు. డబ్బుకు, ఖనిపికి, కారుకు కొరతుండదు. అభ్యర్థి నామ్‌కే వాస్తే అయి ఈ అట్టహాసాల ముందు అప్రధానుడై, కనుమరుగై పోతాడు.

కోవూరులో కాంగ్రెస్ ఎలక్షన్ ప్రచార వ్యూహం ఈ విధంగా వుండబోతుందేమోనని నా వూహకందిన చిత్రాన్ని మీ ముందుంచాను. అంతవరకే! ఇంకా పది పన్నెండు రోజుల వ్యవధి వుంది. పునరాలోచనలు, చేర్పులు మార్పుల వంటివి ఏవైనా జరగడానికి కావలసినంత వ్యవధి. అటువంటి వాటికి లోబడినదే పై వ్రాత!

## ఆదిలోనే అవకాశవాదం !

నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి రాజకీయ జీవిత ప్రారంభ గమనంలోనే దారి తప్పుగొట్టుకున్నారు. ఒక దారిన పోవాలనుకుని, ఇంకో దారిన నడక ప్రారంభించారు. తన రాజకీయ జీవిత భవిష్యత్తంతా దారి తప్పిన ప్రయాణికుడు కాబోతాడనుటకు ఇది సంకేతమా అనిపించుకున్నారు. తాననుకున్న మార్గంలో పోవడానికి దార్లో బెబ్బులి వుందని భయపడ్డాడో ఏమో, పాపం పసివాడు!

శ్రీనివాసులు రెడ్డి దివంగతుడైన మూడవ రోజే తాను కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తానని, తన తండ్రి అడుగు జాడలలో నడుస్తానని కోటలో పత్రికల వారితో చెప్పారు. తండ్రి అడుగు జాడలలో నడవడమంటే ఇదే కాబోలునని ఇప్పుడనిపిస్తుంది. ప్రసన్న కుమార్ రెడ్డి అనుసరించిన వైఖరికి స్థానిక తెలుగుదేశీయుల్లోనే సంతోషించే వారు, చాన్సు పోయిందని విచారించే వారూ వుంటారు. అట్లనే అభ్యర్థిత్వానికి నువ్వా నేనా అనే పోటా పోటీ ప్రయత్నాలు తెలుగుదేశం నాయకుల్లో లేకుండా పోతాయి. కాంగ్రెస్ అభ్యర్థిత్వం తీసుకో వలసిన వారు; తెలుగుదేశం టికెట్‌కు కక్కుర్తి పడడం వల్ల సానుభూతి ఓట్లలో కొంత శాతం కోల్పోవలసి వస్తుంది. స్థానిక కాంగ్రెస్ నాయకులు అంతర్ మథనానికి అవకాశం లేకుండా, అభ్యర్థి నిర్ణయంలో ఆతంకులు లేకుండా, అడ బోయిన తీర్థం ఎదురైనట్లు, మార్గం నిష్కంటకం, సుగమం అయిపోయింది.

తెలుగుదేశం టికెట్ కోసం పార్టీ నాయకుల పోటీ పడకుండా, కాంగ్రెస్ నాయకులు సంకట సందిగ్ధ స్థితి ఎదుర్కోవలసిన అవసరం కలుగకుండా ప్రసన్న కుమార్ రెడ్డి తెలుగుదేశం అభ్యర్థిత్వం స్వీకరించడం ద్వారా ఎంత వుపకారం చేశారు. కాని చెరిగి పోకుండా శాశ్వతంగా వుండేటట్లు అవకాశవాది అనే ముద్రను తనకు తానుగా గట్టిగా గుద్దుకున్నారు! ఈ వారానికి వుపోద్ఘాతం చాలు!

నరసింహ

National నిప్పో స్పెషల్




నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్‌సీల్' తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన మట్సుషిట ఎలక్ట్రిక్– జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రొడక్ట్స తయారీ దారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది.

నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి సాంకేతిక విధానంలో తయారు చేయబడింది.




# అంగట్లో అన్నీ వున్నా అల్లుడి నోట్లో శని!

పరికరాలు, ఆట వస్తువులు వున్నా అవి వుపయోగ పెట్టడానికి ఎన్నో ప్రతిబంధకాలెదురౌతున్నాయి!

లక్షల డబ్బు బ్యాంకులో మూలుగుతున్నా ఏసి స్టేడియం నిర్మాణం నత్తనడక నడుస్తూంది!

## సణుగుడు


డోలేంద్ర

## * వి.ఆర్. కాలేజిలో ట్యూషన్ల వ్యాపారం

## ఆపదలో ఆడపిల్ల— దయతో ఆదుకోండి!



524 002.



# సాగర తీరాన...

మద్రాసుకు దగ్గరలో, మహాబలిపురం ప్రక్కనే, బీచ్ ఆనుకొని
సహజ సిద్ధమైన ప్రకృతి రామణీయకత వుట్టిపడే ప్రదేశంలో,
వాతావరణ కాలుష్యానికి సుదూరంగా నిర్మితమౌతున్న
సుందర విరామ కేంద్రం

## హాలిడేబే

## ఒక్కగంట చాలు....

మద్రాసు నుంచి ఒకే ఒక్క గంట ప్రయాణం–
నగర యాంత్రికత నుంచి మీ శరీరం, మనస్సు రెండూ ఎంతో దూరం
వెళ్లిపోతాయి. ఆ హాయి అనుభవించేదే గాని.... చెప్పేది కాదు!





## వివరాలివీ.....

ప్లాటు ధర 53 వాయిదాలలో చెల్లించవచ్చు. ఒకేసారి
కొనుగోలు పద్ధతి ఆకర్షణీయమైన
డిస్కౌంట్‌తో లభిస్తుంది.
10 వేలు చెల్లిస్తే నచ్చిన ప్లాటు రిజర్వు చేసుకోవచ్చు.

### ఈ అవకాశం వదిలేది కాదు!

- 120 అడుగుల ఈస్ట్‌కోస్ట్ రోడ్‌కు ఆనుకొని ఐదు గ్రౌండ్ల (12000 చ.అ.) స్థలం
- ప్రతి ప్లాటులో 20 హైబ్రిడ్ కొబ్బరిచెట్లు, 2 మామిడి చెట్లు, 10 మీకు నచ్చిన ఇతర రకాల ఫల వృక్షాలు.
- మొత్తం స్థలానికి ఫెన్సింగ్, 24 గంటల కాపలా
- దేవాలయం, ఆట స్థలం, రెండు స్విమ్మింగ్ పూల్స్
- ప్రతి ప్లాటుకూ కరెంటు, నీటి సౌకర్యం
- ప్రాజెక్టు పూర్తయ్యే వరకు చెట్ల పెంపకం మా బాధ్యతే

అంతర్జాతీయ ప్రమాణాల కనుగుణంగా, టైం షేర్ ప్రాతి
పదికపైన 'రిసార్ట్ కాంప్లెక్స్' స్థాపనకు స్థలం కేటాయింపు. అందులో ప్లాటు



సీబ్రీజ్ ఫారమ్స్ ప్రైవేట్ లిమిటెడ్
G-2, స్వాతి కాంప్లెక్స్
22, విజయ రాఘవ రోడ్డు
టి. నగర్, మద్రాసు - 600 017.
టెలిఫోన్: 825 1193



Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET Printing at Nayagara Books (Pvt) Ltd.